PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 174 | 29 మంగళవారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## మంత్రి గారి గీతోపదేశం

# ఫలించినట్లేనా?

**- అభివృద్ధి కార్యక్రమాల్లో అంతా ఒకటయ్యారు,, - రైల్వే కోడూరు కూటమిలో ఖుషి ఖుషి,,,**










**ఏపీ బ్యూరో (ప్రజా సీమ)**

నిన్న మొన్నటి వరకు ఉప్పు నిప్పుగా ఉన్న రైల్వే కోడూరు తెలుగు తమ్ముళ్లు మంత్రిగారి గీతోపదేశంతో ఒక మెట్టు దిగి పార్టీ కోసం ఒక్కటైనట్లు కనిపిస్తున్నారు. సోమవారం నాడు రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి, పెనగలూరు మండలాలలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో అందరూ ఒక్కటే ప్రారంభోత్సవాలు నిర్వహించడం కుషి కుషీగా కనిపించడం చూస్తుంటే మంత్రిగారి గీతోపదేశం ఫలించినట్లే కనిపిస్తోంది.

**తత్వం బోధపడినట్లేనా?**

ఇటీవల తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రులైన అనగానే సత్యప్రసాద్ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న మనస్పర్థలను, నాయకుల మధ్య ఉన్న దూరాలను తగ్గించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకుని పార్టీ భవిష్యత్తు కోసం ముందుకు ఎలా నడవాలో కూడా ఆయన కొన్ని సూచనలు చేశారు. ఇందులో ముఖ్యంగా టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డితోపాటు విశ్వనాథ్ నాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్, కేకే చౌదరి లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పించాలని, అభివృద్ధి పనులలో సమాన ప్రాధాన్యత అందించాలని, పార్టీ భవిష్యత్తు దృశ్య అందరూ కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని, అలా కాకుండా ఎవరికి వారే యమునా తీరే అనేలా ఉంటే మాత్రం తెలుగుదేశం పార్టీతోపాటు కూటమికి కూడా కోలుకోలేని దెబ్బ తగులుతుందని స్పష్టంగా తెలియజేసి, భవిష్యత్తులో వ్యవహరించాల్సిన విధివిధానాలను మంత్రిగారు గీతోపదేశం ల బోధించి పంపించడంతో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆ బోధన స్పష్టంగా కనిపించింది.

**వీరు హ్యాపీ ,, ఇక కార్యకర్తల వంతు,,**

టిడిపి అధిష్టానం రైల్వే కోడూరులో నాయకుల మధ్య అంతరాన్ని తగ్గించాలని చేసిన ప్రయత్నం సోమవారం జరిగిన కార్యక్రమంలో స్పష్టంగా కనిపించి వీరు హ్యాపీగా తర్వాత వంతు కార్యకర్తలదే అనేది స్పష్టంగా తెలుస్తుంది. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది సీనియర్ తెలుగు తమ్ముళ్లు తమకు న్యాయం జరగడం లేదని, కార్యకర్తలుగా తమకు చాలా ఇబ్బందులు ఉన్నాయని, తాము అధికారంలో ఉండి కూడా ఇబ్బందులు పడుతూ వివక్షకు గురవుతున్నామని ఆవేదన అనేకమార్లు బహిరంగంగానే వ్యక్తపరిచారు. అయితే నేడు నాయకులందరూ ఐకమత్యంగా స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కూడా అంతో ఇంతో న్యాయం జరిగితే బాగుంటుందని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఆ దిశగా భవిష్యత్తులో వచ్చే అభివృద్ధి కార్యక్రమాలలోనూ, ఇతర పనులలోను కార్యకర్తలకు పెద్దపీట వేసేలా చర్యలు తీసుకోబోతున్నట్లు సమాచారం. మొత్తానికి పార్టీ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అటు నాయకులు ఇటు కార్యకర్తలు సంతృప్తి పడితే మాత్రం రైల్వే కోడూరు కూటమి కి బిగ్ బూస్ట్ వచ్చినట్లే.

## టీజీపీఎస్సీ కీలక ప్రకటన...

### పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

- టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల
- అక్టోబర్, నవంబర్ నెలల్లో పరీక్షల నిర్వహణ
- అసిస్టెంట్ సైంటిస్ట్, ఏఈఈ, డీఈవో పోస్టులకు తేదీల ఖరారు
- కంప్యూటర్ ఆధారిత విధానంలో జరగనున్న పరీక్షలు

తెలంగాణలోని నిరుద్యోగులకు కీలక సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరీక్షల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిం చనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. లక్షలాది మంది అభ్యర్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పలు కీలక పోస్టులకు సంబంధించిన పరీక్షల తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టులకు అక్టోబర్ 24న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్షలు నిర్వహించనున్నారు.

...మిగతా 2 లో...



## తెలంగాణలో 41 కొత్త బార్లకు

# గ్రీన్ సిగ్నల్...

### నేటి నుంచి దరఖాస్తుల ఆహ్వానం

- తెలంగాణలో కొత్త బార్ అండ్ రెస్టారెంట్లకు నోటిఫికేషన్ జారీ
- దరఖాస్తుకు లక్ష రూపాయల నాన్-రిఫండబుల్ ఫీజుగా నిర్ణయం
- అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ, 16న లాటరీ ద్వారా కేటాయింపు
- కొత్త బార్ల ద్వారా ప్రభుత్వానికి రూ.14.62 కోట్ల వార్షిక ఆదాయం అంచనా
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 14, ఇతర మున్సిపాలిటీల్లో 27 బార్ల ఏర్పాటు

## యువకుడిపై చేయి చేసుకున్న మంత్రి...

# తీవ్రంగా స్పందించిన

## - రాహుల్ గాంధీ...

- ఢిల్లీలో యువకుడిపై చేయి చేసుకున్న మంత్రి పర్వేశ్ వర్మ
- ఘటనపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- బీజేపీ నేతలకు ఓటర్లంటే భయం లేదంటూ విమర్శ
- ఇదంతా అధికార అహంకారమేనని రాహుల్ ఘాటు వ్యాఖ్యలు
- ఆయనకు విషయం తెలియదంటూ మంత్రి కౌంటర్



## ఈడీ కార్యాలయం వద్ద

# బీఆర్ఎస్ ఆందోళన...

### మంత్రి పొంగులేటి నివాసంలో జరిపిన సోదాల వివరాలు వెల్లడించాలని డిమాండ్



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసం, కార్యాలయాలతో పాటు సంబంధిత ప్రాంతాల్లో 2024 సెప్టెంబర్ 27, 28 తేదీల్లో ఈడీ నిర్వహించిన సోదాలు, అనంతరం కొనసాగిన దర్యాప్తు వివరాలను వెల్లడించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్వై ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద్ గౌడ్, సంజయ్, పార్టీ సీనియర్ నాయకులు తలసాని సాయి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు ఆందోళన నిర్వహించారు.ఈడీ కార్యాలయంలోకి వెళ్లి అధికారులకు వినతిపో, ఇప్పటివరకు దర్యాప్తు ఏ దశలో ఉందో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోదాల్లో స్వాధీనం చేసుకున్న నగదు, పత్రాలు, డిజిటల్ పరికరాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వెల్లడించాలని కోరారు.ఈడీ సోదాలు సుమారు 16 ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగాయని, పెద్ద సంఖ్యలో అధికారులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారని లేఖలో పేర్కొన్నారు. సోదాల సందర్భంగా నగదు లెక్కింపు యంత్రాలను కూడా తీసుకెళ్లినట్లు నాయకులు వెల్లడించారు. సోదాల అనంతరం స్వాధీనం చేసుకున్న వస్తువులు, తదుపరి దర్యాప్తు చర్యలపై స్పష్టమైన సమాచారం వెల్లడించలేదని ప్రశ్నించారు.నరసాపూర్ కోదండల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, వాటింగపల్లి ఎఫ్ఐఆర్, కొత్వాల్‌గూడ--మనసా హిల్స్‌కు సంబంధించిన అంశాలను లేఖలో ప్రస్తావించారు. దర్యాప్తు ప్రస్తుత స్థితి . తదుపరి చర్యలు ఏమిటి? ఈ వివరాలను 15 రోజుల్లోగా వెల్లడించాలని బీఆర్ఎస్ నాయకులు ఈడీని కోరారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలన్నదే తమ అభిప్రాయమని, ప్రజలకు సంబంధించిన కేసుల దర్యాప్తు పురోగతిపై సంబంధిత సంస్థలు పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

- నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన
- స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం

తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరం తర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టి వేస్తూ, రాష్ట్రపతి ఉత్త ర్వులను కచ్చి తంగా అమలు చేయా ల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.

# డాక్టరేట్ ప్రధానం డాక్టర్ శరత్ కుమార్ సేవా బావానికి నిదర్శనం

రాజంపేట,(ప్రజా సీమ)




డాక్టరేట్ ప్రధానం శరత్ కుమార్ సేవ భావానికి నిదర్శనమని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చామర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ శరత్ కుమార్ రాజు సమాజ సేవ సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ రంగంలో కూడా రాణించాలని అప్పుడు ఇంకా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందని చెప్పారు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్లటూరి శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ వాళ్ల నాన్న కొండూరు రామరాజు రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ న్యాయవాద వృత్తితోపాటు విద్య,సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు శ్రీశైలం ఆలయ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈయన రాజకీయాల్లో ఉంటే రాజంపేట చరిత్రనే తిరగరాస్తాడని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా శరత్ కుమార్ రాజు పాల్గొనాలన్నారు.సోమవారం రాజంపేట ఏబీసీ గార్డెన్లో డాక్టర్ కొండూరు శరత్ కుమార్ రాజుకు వాకర్స్ ఇంటర్నేషనల్ జాతీయ స్థాయిలో న్యాయ, సమాజ సేవ కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించిన సందర్భంగా భారతీయ కేంద్ర ప్రభుత్వం గుర్తించబడిన( సాహిత్య సేవ అవార్డు కౌన్సిల్ ఢిల్లీ వారు) డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆత్మీయ బంధువులు మరియు వాణిజ్య విద్యాసంస్థలు మేధావులు రాజంపేట ప్రముఖులు డాక్టర్ కొండూరు శరత్ కుమార్ రాజును ఘనంగా సత్కరించారు ... ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా శరత్ కుమార్ రాజు చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ ప్రధానమవడం మన రాజంపేటకే కాదు ఆంధ్రప్రదేశ్ కి గర్వకారణమని తెలిపారు ఈ గౌరవ డాక్టరేట్ కి ఈయన నిజమైన అర్హుడని కొనియాడారు డాక్టరేట్ పొందిన శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ ఈ గౌరవానికి వెలకట్టలేని ఆత్మీయ బంధువులు తల్లిదండ్రుల దీవెనలు భగవంతుని ఆశీస్సులు రాజంపేట వాసుల ప్రోత్సాహం వలన ఇదంతా సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ డాక్టరేట్ ని రాజంపేట పౌర సమాజానికి అంకితం చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# పీజీఆర్ఎస్‌లో 68 అర్జీలు స్వీకరణ

పిఠాపురం (ప్రజా సీమ )




పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా ఏపీడీ పి వసంత మాధవి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 68 అర్జీలు అందినట్లు తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 14 , మున్సిపాలిటీకి 18 , పంచాయతీరాజ్ శాఖకు 09 , పోలీసు 6, ఇతర శాఖలకు సంబంధించి 21 అర్జీలు ఉన్నాయని తెలిపారు.ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్జీదారులు తమ అర్జీ నమోదు వివరాలు, నమోదైన అర్జీ ప్రస్తుత స్థితి, దానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) కు నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.పజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి వ్యక్తిగతంగా హాజరు కాలేని అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జీఓవి డాట్ ఇన్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, తమ అర్జీ నమోదు వివరాలు, ప్రస్తుత స్థితిని కూడా సదరు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల రెవెన్యూ అధికారులు మరియు అన్ని సంబంధిత మండల స్థాయి అధికారులు, సంబంధిత డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 41 కొత్త బార్లకు

# గ్రీన్ సిగ్నల్...

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో కొత్తగా 41 బార్ అండ్ రెస్టారెంట్ల (2బీ) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరితో కూడిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలో 14, రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో 27వరార్లకు రూ.44 లక్షలు, బోధన్ వంటి కొన్ని ప్రాంతాలకు రూ.42 లక్షలు, మిగిలిన మున్సిఎఎల్లంపల్లి, మద్దూరు, గుమ్మడిదల వంటి ప్రాంతాల్లో తొలిసారిగా బార్లు ఏర్పాటవుతున్నాయి. వీటితో పాటు చేవెళ్ల, మొయినాబాద్, కొడంగల్, పరిగి, అశ్వరావుపేట, కల్లూరు, మక్తల్, నర్సంపేట, స్టేషన్ ఘన్‌పూర్, ములుగు వంటి పలు మున్సిపాలిటీల్లోనూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా సుమారు 1,185 బార్లు ఉండగా, ఒక్క హైదరాబాద్‌లోనే 657 బార్లు ఉన్నాయి.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది.ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# పితృదేవతల స్మరణలో పవన్ కళ్యాణ్ అన్నదాన సంకల్పం

## నియోజకవర్గంలో రెండో రోజు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఓదూరి కిషోర్

పిఠాపురం (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల రెండో రోజు సేవా కార్యక్రమాలను జనసేన పార్టీ ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ పర్యవేక్షించారు. నియోజవర్గంలో నిర్వహిస్తున్న అన్నసమారాధన కార్యక్రమాలకు హాజరైన ఆయన,ఆలయ ప్రాంగణంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు అన్నప్రసాదం అందుతున్న తీరును స్వయంగా తెలుసుకున్నారు. భక్తులతో ముచ్చటిస్తూ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.
అన్నదాన కార్యక్రమంలో సేవాభావంతో పాల్గొన్న ఓదూరి కిషోర్ కాసేపు స్వయంగా భక్తులకు భోజనాలు వడ్డించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. నాయకుడిగా కార్యక్రమాన్ని పర్యవేక్షించడమే కాకుండా, భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించడం ద్వారా సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని చాటిచెప్పారు. అన్నదానం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లను సమన్వయం చేశారు.ఈ సందర్భంగా ఓదూరి కిషోర్ మాట్లాడుతూ, పితృదేవతల స్మరణార్థం పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో 14 రోజులపాటు నియోజకవర్గంలోని 13 ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించడం అభినందనీయమన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించడం పవిత్రమైన సేవగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో సేవాభావాన్ని, మానవత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.పిఠాపురం నియోజకవర్గంలో అన్నసమారాధన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని, రానున్న రోజుల్లోనూ నిర్ణీత ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.



# ఎల్ నినో ఎఫెక్ట్

## తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి

ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది.ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# టీజీపీఎస్సీ కీలక ప్రకటన... పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

అదేవిధంగా, ఆర్ అండ్ బీ శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టులకు నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి.పాఠశాల విద్యాశాఖకు చెందిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి నవంబర్ 12, 13 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ షెడ్యూల్ విడుదలవడంతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

# జన సమూహం మధ్యలో ఎయిర్టెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలి

## రెడియోషన్ ప్రభావము ప్రజల పైపడుతుంది

## బాదితులకు అండగాఉంటాము సిపి ఐ

కాకినాడ జిల్లా పిఠాపురం,,, పట్టణ పరిధి మాధపురంరోడ్డు పైడితల్లి గుడి సమీపంలో కోర్టులోఉన్న భూమిలో స్థా నిక ప్రజలు అభ్యంతరాలుతెలిపె, ఎయిర్ టెల్ టవర్ మా ఇళ్లమధ్యవద్దుబాబోయని,తక్షణమే టవర్ నిర్మాణం పనులుఆపాలని స్థా నికులు సోమవారం పిజీ ఆర్ ఎస్ లో అధికారులకు పిర్యాదు చేసారు. ఆనంతరం పాడాకార్యాలయంలో నిరసనలుచెబట్టారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ మద్దత్తు తెలిపారు. బాదితులు, సిపిఐ నాయకులు సాకారామకృష్ణ మీడియా తో మాట్లాడుతూ గతంలో జియో టవర్ నిర్మాణం చెపట్టారని దానివలన రిడియోషన్ ఎదురుకుంటున్న క్రమంలో మళ్ళి జియోటవర్ దగ్గర లోనే ఎయిర్టెల్ టవర్ నిర్మాణం చెబట్టడం దారుణమని స్థానికంగా చంటిపిల్లలు,వృద్దులు, గర్భిణీస్త్రీలకు రెడియోషన్ సమస్య ఉంటుంది గనుక తక్షణమే టవర్ నిర్మాణం ఆపాలని పవన్ కళ్యాణ్ ఈసమస్యమీద దృష్టి పెట్టి న్యాయంచేయాలని కోరారు. టవర్ ఉండడంవలన పరిసరాల లో సిగ్నల్ సమస్య తీరుతుందని ఈటవర్ నిర్మాణానానికి మేము వ్యతిరేకం కాదని కొంచెం దూరంలో ఉండడంవలన మాకు రెడియోషన్ ప్రాబ్లమ్ ఉండదనే ఉద్దేశంతో అధికారులకు మా విన్నపమని వారు ఇబ్బందులుతెలిజేసారు.ప్రజల అభిప్రాయం మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆలోచనచేయడం మంచిదని సిపిఐ పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజాల నాగేశ్వరరావు, బి. సత్తిబాబు, గొర్రె వెంకట్రావు, పంతం బాబి, గొర్రి రాధమ్మ,పీ.బాబ్జి,ఎస్. బేబీ తదితరులు పాల్గొన్నారు



# యువకుడిపై చేయి చేసుకున్న మంత్రి... తీవ్రంగా స్పందించిన

మొదటిపేజీ తరువాయి

ఓ యువకుడిపై బీజేపీ మంత్రి భౌతిక దాడికి దిగిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. అధికార మదంతో బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని, వారికి ఓటర్లంటే కనీస భయం లేదని ఆయన ధ్వజమెత్తారు. వివరాల్లోకి వెళితే... ఢిల్లీ పీడబ్ల్యూడీ మంత్రి పర్వేశ్ వర్మ ఆదివారం తన నియోజకవర్గ పరిధిలోని తిలక్ నగర్‌లో రోడ్ల పనులను తనిఖీ చేశారు. ఆ సమయంలో ఓ యువకుడు రహదారుల నిర్మాణంలోని లోపాలపై ప్రశ్నిస్తూ వీడియో తీయడం ప్రారంభించాడు. దీంతో ఆగ్రహానికి గురైన మంత్రి ఆ యువకుడి చెంపపై కొట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.ఈ ఉదంతంపై రాహుల్ గాంధీ మండిపడ్డారు. "ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తే చెంపదెబ్బ, పేపర్ లీకేజీలపై నిలదీస్తే లాఠీఛార్జ్, పార్లమెంటులో గళమెత్తితే మైక్ ఆఫ్ చేయడం.. ఇవన్నీ అధికార అహంకారానికి నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు. ఓట్లు దొంగిలించి అధికారంలోకి వస్తున్నందునే, తప్పు చేస్తే ప్రజలు గద్దె దించుతారన్న భయం వారిలో లేకుండా పోయిందని రాహుల్ ఆరోపించారు. ఇలాంటి పార్టీలకు ప్రజల మద్దతుతో పనిలేదని ఆయన వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ విమర్శలపై మంత్రి పర్వేశ్ వర్మ స్పందించారు. ఈ విషయం గురించి రాహుల్‌కు కనీస అవగాహన లేదని, ఆయన ఇటువంటి అంశాలకు దూరంగా ఉంటేనే మంచిదని హితవు పలికారు.

# 'తాయ్ మామన్'

మొదటిపేజీ తరువాయి

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేడు మధురైలో 'తాయ్ మామన్' గోల్డ్ రింగ్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మధురైలోని ప్రభుత్వ రాజాజీ ఆసుపత్రిలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా సీఎం విజయ్ ఈ బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు.బిస్కెట్ కలర్ చొక్కా, పంచె ధరించిన సీఎం విజయ్, వేదికపై ముగ్గురు శిశువులకు స్వయంగా బంగారు ఉంగరాలు తొడిగి పథకాన్ని ప్రారంభించారు. తల్లులను ఆప్యాయంగా కుర్చీల్లో కూర్చోబెట్టి, పక్కనే ఉండి చిన్నారుల వేళ్లకు జాగ్రత్తగా ఉంగరాలు తొడిగారు. అనంతరం ఆయన వేదిక దిగి కింద కూర్చున్న మరో 12 మంది తల్లులు, వారి శిశువుల వద్దకు వెళ్లారు. అక్కడ చిన్నారులను చేతుల్లోకి తీసుకుని, వారి తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు పేరు పెట్టాలని సీఎం విజయ్‌ను కోరారు. వారి అభ్యర్థనను మన్నించిన ఆయన, చిన్నారులను ఎత్తుకుని సంప్రదాయబద్ధంగా మూడుసార్లు పేరును ఉచ్చరించి నామకరణం చేశారు. ఈ భావోద్వేగపూరిత క్షణాల్లో అక్కడున్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తల్లులతో సెల్ఫీలు దిగి, కరచాలనం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఆ తర్వాత ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ వార్డును సందర్శించి, అక్కడ మరో 10 మంది శిశువులకు బంగారు ఉంగరాలు అందించారు. వైద్యుల సమక్షంలో చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో సరదాగా గడిపారు. అంతకుముందు ఉదయం 11 గంటలకు చెన్నై నుంచి మధురై విమానాశ్రయానికి చేరుకున్న సీఎం విజయ్‌కు పార్టీ కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఆయన కాన్వాయ్ ఆసుపత్రికి వెళ్లే దారి పొడవునా ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలు నిలబడి పూలవర్షం కురిపించారు. రాజాజీ ఆసుపత్రి వద్ద వాహనం దిగి, జనసందోహం మధ్య నడుచుకుంటూనే వేదిక వద్దకు చేరుకున్నారు. దారిలో ఆసుపత్రి సిబ్బంది, ప్రజలకు అభివాదం చేస్తూ, పలుచోట్ల ఆగి వారితో ఫొటోలు దిగారు. సీఎం రాకతో ఆసుపత్రి పరిసరాలు జనసంద్రంగా మారాయి.

# ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం మాములుగా ఉండదు: దానం నాగేందర్

ఈ ఎన్నికలో వచ్చే తీర్పు నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా దానం నాగేందర్, బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ 'ఓట్ల దొంగతనం' చేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఇదే జరిగిందని విమర్శించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఖైరతాబాద్ సీటు ఫలితాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేదని ఆయన స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దానం డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్‌పై అనర్హత వేటును సుప్రీంకోర్టు సమర్థించడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ ఉపఎన్నికలో పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఇప్పటికే ప్రకటించారు.

మొదటిపేజీ తరువాయి

ప్రజాసీమ

## పుష్కరిణి ప్రహరీ నిర్మాణానికి రూ.2,50,000 అందజేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి!

పుంగనూరు ప్రజాసీమ:

పట్టణంలోని కోనేరు పుష్కరిణి గోడను కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో పురాతనమైన ఈ కట్టడానికి బీటలువారాయి. కొద్దిరోజుల ముందు పట్టణంలో పర్యటించిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఆయనే స్వయంగా బీటలవారిన గోడను పరిశీలించారు. సోమవారం మాజీ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండు లక్షల 50 వేల రూపాయలను గోడ నిర్మాణానికి నిర్వాహకులైన పరమేష్, హరి, గంగాధర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండవీటి నాగభూషణం, త్యాగరాజు, అమరేంద్ర, రాజేష్ హేమంత్ పాల్గొన్నారు.



## బాధితు పక్షాన నిలవడమే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యం

### - జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి స్పష్టం

### - ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 80 ఫిర్యాదుల స్వీకరణ

మదనపల్లె (ప్రజా సీమ) :

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.మొత్తం 80 ఫిర్యాదుల్లో భూ వివాదాలు 35,ఆర్థిక వివాదాలు 11,న్యూసెన్స్ 7,పరిపాలనా సంబంధిత 7,ఇతరాలు 7,కుటుంబ వివాదాలు 6,సైబర్ 4,దొంగతనాలకు సంబంధించినవి 3 ఉన్నాయి.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు.కార్యక్రమానికి రాలేని వారు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.బాధితులకు అండగా నిలవడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని ఆయన వెల్లడించారు.



## భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

### - మాజీ ఎంపీ డా.తులసిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

దేహం కంటే దేశం మిన్న అని భావించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి కొనియాడారు. సోమవారం భగత్ సింగ్ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇంకిల్వాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఆంగ్లేయుల దాస్య శృంఖలాల నుంచి భారతమాత విముక్తి కోసం ఉరికంభం ఎక్కి భగత్ సింగ్ అమరుడైనట్లు తులసిరెడ్డి వెల్లడించారు. స్వాతంత్ర సమరయోధుల్లో అగ్రగణ్యుడు, ప్రభావ వంతమైన విప్లవ వీరుడని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, రవీంద్రారెడ్డి, వెంకటేష్, బద్రీ, వేమయ్య, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత జాబితాలోని 22ఏ భూమికి అక్రమ పట్టా

### -కలెక్టర్ లాగిన్ ఆడిట్ బయటపెట్టాలని డిమాండ్ చేసిన మంథని రాజగోపాల్

(ప్రజా సీమ)

మంథని పట్టణంలోని సర్వే నం. 94/బి (ఇంటి నం. 2-5/ఏ)లోని తన రేకుల పెడ్డును కూల్చివేసి నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంథని రాజగోపాల్ సోమవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. 94/డి లో జంబోజి శంకరయ్యకు పట్టా ఇచ్చేందుకు ఉపయోగించిన కలెక్టర్ లాగిన్ ఆడిట్ వివరాలు బయటపెట్టాలని కోరారు. సర్వే నం. 94లో 7 అక్రమాలు జరుగుతు న్నాయని ఆయన ఆరోపించారు. నాలా పన్ను లేకుండా గృహ నిర్మాణ అనుమ తులు, 788/1982 తప్పుడు రిజిస్ట్రేషన్, 40 ఏళ్లుగా సువర్ణ అమృత పేరుపై ఉన్న 94/డి భూమికి యాజమాన్యం లేకుండానే పట్టా, 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నా పట్టా చేయడం, రూ. 82 లక్షల భూమిని రూ. 5.62 లక్షలకు చూపి స్టాంప్ డ్యూటీ ఎగవేత, తహసీల్దార్ సిఫారసు లేకుండా కలెక్టర్ లాగిన్ తో పట్టా చేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. తనకు న్యాయం చేసి సబ్ డివిజనల్ సర్వే చేయించాలని పెద్దపల్లి కలెక్టర్ కు మంథని రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# పుల్లంపేటలో మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొనసాగుతున్న సేవలు

### : 57 మంది యువత స్వచ్ఛంద రక్తదానం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రక్షణ రక్తదాన సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంరక్తదాతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికల అందజేత





పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సాగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారంనాడు పుల్లంపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు. రక్షణ రక్తదాన సంస్థ సహకారంతో, బీజేపీ పుల్లంపేట మండల అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెంగల్ రాజు ప్రత్యేక అతిథిగా పాల్గొనగా, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సానే శేఖర్ వైద్యాధికారులతో కలిసి రక్తదాన ప్రక్రియను పర్యవేక్షించి దాతల ఆరోగ్య పరిస్థితులనుపరిశీలించారుప్రాణదానంతో సమానమైన సేవ: ఎమ్మెల్యే అరవ శ్రీధర్ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ.. "ప్రధాని మోదీ నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతో జీవిస్తూ దేశ ప్రజలకు మరింత కాలం సేవలు అందించాలి. ఆయన నాయకత్వం, దేశాభివృద్ధికి చేస్తున్న కృషి సమాజానికి స్ఫూర్తిదాయకం. రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన మానవతా సేవ. మనం ఇచ్చే ఒక చుక్క రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుంది. ప్రధాని పుట్టినరోజున వేడుకలకే పరిమితం కాకుండా యువత ఇలా సామాజిక సేవకు ముందుకు రావడం అభినందనీయం" అని కొనియాడారు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.57 యూనిట్ల రక్తం సేకరణ: మనోహర్ రెడ్డిబీజేపీ మండల అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. రక్షణ రక్తదాన సంస్థ, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక యువత సమన్వయంతో నిర్వహించిన ఈ శిబిరంలో 57 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవడం కన్నా మించిన సేవ లేదని, భవిష్యత్తులోనూ ఇటువంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువత నూకల శివతేజ, మామిళ్ల రవణ, అవ్వరు జగదీష్, నాగేష్, తో పాటు బీజేపీ, కంబాల శ్రీనివాసులు ప్రకాష్. భరత్. వెంకటేష్. నాగరాజుఎన్డీఏ కూటమి శ్రేణులు, విశేష సంఖ్యలో పాల్గొన్నారు. రక్తదానం చేసిన దాతలకు నిర్వాహకులు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

# పేదల కళ్ళల్లో ఆనందమే కూటమి లక్ష్యం

### - బిటెక్ రవి సారద్యంలో ప్రజా సమస్యల పరిష్కారం

### - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ.. వీరి కళ్ళల్లో ఆనందం నింపడమే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక రామలింగయ్య కాలనీలో పేదలకు మంజూరైన ఇళ్ల స్థలాల వెరిఫికేషన్ పక్రియలో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో పేదలకు మంజూరైన ఇంటి పట్టాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షించదగ విషయమన్నారు. నిరుపేదలైన అర్హులందరికీ ఎటువంటి వ్యత్యాసం లేకుండా ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సక్రమంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. గతంలో ఇచ్చిన పట్టాలకు చట్టబద్ధమైన హక్కును కల్పిస్తూ రిజిస్ట్రేషన్లు చేయాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సిఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పులివెందుల నియోజకవర్గ పరిధిలోని ఇంటి పట్టాల విషయంపై కలెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేసి ఈ పక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని చెప్పిన ఘనత ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)కి దక్కిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ వీటి పరిష్కారానికి ఎనలేని సేవలు అందిస్తున్నట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, నాయకులు జబిబుల్లా, బాలప్రతాప్, సాయి, టోపివలి, సచివాలయ కార్యదర్శి నాగార్జున, విఆర్ఓ విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా పోలీసులు బృందవణి, భారతీ, ఇంజనీర్ అసిస్టెంట్ ఇమామ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రోక్తంగా తరిగొండ పుష్కరిణి పునరుద్ధరణకు శంఖుస్థాపన

### - హాజరైన టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు

### - విచ్చేసిన ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి,జి.శంకర్ యాదవ్





మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గం,తరిగొండలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి పుష్కరిణి పునరుద్ధరణకు శంకుస్థాపన పూజ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు విచ్చేయగా పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,టీటీడీ సభ్యురాలు పనబాక లక్ష్మి,భానుప్రకాష్ రెడ్డి,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సువాసి ప్రసాద్ బాబు,తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇంచార్జి,మాజీ శాసనసభ్యులు జి.శంకర్ యాదవ్,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,పుంగనూరు టిడిపి ఇంచార్జ్ మధుసూదన్ నాయుడు,జిల్లా బిజెపి అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జి.శంకర్ మాట్లాడుతూ తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉందన్నారు.సత్య ప్రమాణాలకు సైతం ఈ ఆలయం ప్రసిద్ధిగాంచిందన్నారు.ఆలయ పుష్కరిణి పునరుద్ధరణకు శంకుస్థాపన మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగిందని,ఇంతటి బృహత్తర కార్యక్రమానికి తాను హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షాలతో ప్రజలు ఆనందంగా జీవించాలని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షం కావాలని ఆకాంక్షించారు.టిడిపి అతిరథ మహారథులు,వేద పండితులు తరలి రావడంతో తరిగొండలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.

# దేశ ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు

## - విచారణ జరపాలని డీసీసీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ డిమాండ్

## - జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన





**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఓటర్ల జాబితాలో (సర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అన్నమయ్య జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పార్టీ నాయకులతో కలసి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి,పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం ప్రజా పిర్యాదుల వేదికలో వినతి పత్రం సమర్పించారు.అంతకుముందు స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 13 కోట్ల ఓటర్లకు సంబంధించి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్నికల ప్రక్రియలో జరిగినట్లు వస్తున్న ఆరోపణలు,అవక తవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని,జ్ఞానేశ్వర్ కుమార్ ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని స్పష్టం చేశారు.పీలేరు నియోజకవర్గం ఇంచార్జి బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి నప్పటి నుంచి నేటి వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ పరిదిలో ఓట్లు చోరీ ఎప్పుడు జరగలేదని విమర్శించారు.రాజ్యాంగ బద్ధమైన పదవిలో 140 కోట్ల మంది ప్రజల పక్షాన పనిచేయాల్సిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్ష వివాదాస్పద నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు.కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ తీసుకున్న నిర్ణయాలపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా తయారీలో చేర్పులు,మార్పులు,తొలగింపులు,సవరణల్లో జరుగుతున్న పరిణామాలే నిదర్శనమని గుర్తుచేశారు.గడిచిన 10 నెలల కాలంలో 14 పర్యాయాలు త్రిసభ్య కమిటీలోని ఇద్దరు ప్రతినిధులు రాత పూర్వకంగా అభ్యంతరాలను వ్యక్తం చేసిన వాటిని కూడా పక్కన పెట్టడం ఎన్నికల ఓటర్ల జాబితాలో అవకతవకలకు నిదర్శనమని గుర్తుచేశారు.ఇందుకు ప్రధాన ఎన్నికల కమీషనర్ బాధ్యత వహిస్తూ వైదొలగాలని డిమాండ్ చేశారు.యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి ఆనంద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ పరిధిలో అన్ని రాష్ట్రాలలో నూ ఓట్ల చోరీ జరిగిందని విమర్శించారు.దీనివల్లే ఎన్డీఏ అధికారంలో కొనసాగుతొందని పేర్కొన్నారు.రానున్న 2029లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని,అప్పుడు అన్ని విషయాలు బయటకి వస్తాయన్నారు.దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా,ఏపీ సీసీ కిసాన్ ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సమీరుద్దీన్,డీసీసీ మహిళా అధ్యక్షురాలు మల్లిక,నాయకులు సయ్యద్ బాషా,రెడ్డి బాషా,ఇస్మాయిల్,నియోజకవర్గ మైనారిటీ నాయకులు సమీర్,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు రవి,రాయచోటి ఇంచార్జ్ అమీర్ బాషాతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు దీక్షిత ఎంపిక

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**



పుల్లంపేటమండల పరిధిలోని అనంతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్. దీక్షిత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం రైల్వేకోడూరులో నిర్వహించిన జిల్లా స్థాయి 'అండర్-19 కబడ్డీ అసోసియేషన్' ఎంపిక పోటీలలో ఆమె అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ అవకాశం దక్కించుకున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు (గ్రాణ) మయూరి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణీంద్ర, ఉపాధ్యాయ బృందం దీక్షితను ప్రత్యేకంగా అభినందించారు. పి.డి. మయూరి మాట్లాడుతూ --- "నిరంతర శ్రమ, పట్టుదల, నిబద్ధత ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చని నిరూపించడంలో దీక్షిత ఒక ఉదాహరణగా నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, మన మండలానికి మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి. భవిష్యత్తులో జాతీయ కబడ్డీ జట్టులో స్థానం సంపాదించి దేశ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

# స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఏవో శ్రీధర్ రెడ్డి

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీధర్ రెడ్డి స్వచ్ఛ రథాన్ని పరిశీలించి ప్రజలను చైతన్యపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంట్లో నిరుపయోగంగా ఉన్న ఇనుము వస్తువులు, పాత పుస్తకాలు, డ్రమ్ములు, ప్లాస్టిక్ తదితర వ్యర్థ పదార్థాలను స్వచ్ఛ రథానికి అందజేసి, వాటికి బదులుగా అవసరమైన ఉపయోగకరమైన వస్తువులను పొందవచ్చని తెలిపారు.ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడంతో పాటు వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని స్వచ్ఛ గ్రామ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.




# మున్సిపాలిటీ డ్రైనేజీతో పాటు డ్రైనేజ్ పాలిటిక్స్‌కు కూడా క్లీన్

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





**రాజంపేట,(ప్రజా సీమ)**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.సోమవారం నాడు రాజంపేట పట్టణం ఎర్రబల్లి నందు ఆయన పర్యటిస్తూ డ్రైనేజ్ పూడికతీత పనులను చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఐతే సుమారు 3 నుండి 4 వేల మంది జనాభా కలిగివున్న ఎర్రబల్లి ప్రాంతంలో గత వైకాపా ప్రభుత్వ తప్పిదం



వలన మురుగు కాలువలు మూసుకుపోయి వాటి కనెక్టివిటీతో ఉన్న ప్రధాన కాలువ ఎక్కడుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, దీనివలన కొంతమేర ఇబ్బందులు ఉన్నప్పటికీ సరి చేస్తామని తెలియజేశారు.గత వైకాపా ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ అరాచకానికి తప్ప, ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని చమర్తి విమర్శించారు. మున్సిపాలిటీ డ్రైనేజీని సరిచేయడంతో పాటు వైకాపా డ్రైనేజ్ పాలిటిక్స్‌కు కూడా చెక్ పెడతాం.ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూ అభివృద్ధి,సంక్షేమంపై దృష్టి సారిస్తాం" అని చమర్తి జగన్ మోహన్ రాజు స్పష్టం చేశారు రాజంపేట అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు టీ. లక్ష్మీనారాయణ,పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డియ్య నాయుడు,మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి,సీనియర్ నాయకులు బండారు బాలయ్య, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు నూగుల రమేష్ రాయల్,మన్నూరు పీరు సాహెబ్,చినేపల్లి హరీష్ కుమార్,మహమ్మద్ అలీ పలువురు స్థానిక ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జి.శంకర్ యాదవ్ తో యువనేత ప్రవీణ్ రాయల్ ఆత్మీయ కలయిక

## - గజమాలతో మాజీ ఎమ్మెల్యేకి ఘనసన్మానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ని మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి యువనేత ప్రవీణ్ రాయల్ తెదేపా పెద్దమండ్య మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ (బిల్డర్ రమణ) ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనను గజమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రాయల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల నందు బలమైన బీసీ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.2014 నుండి 2019 వరకు ఎమ్మెల్యేగా తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని,మారుమూల ప్రాంతాలకు సైతం మౌలిక సదుపాయాలను కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తంబళ్లపల్లి ఇన్చార్జిగా అవకాశం కల్పించడం శుభసూచకమన్నారు.జి.శంకర్ యాదవ్ సారధ్యంలో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కుతుందని,పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాజంపేట పార్లమెంట్ నాయకులు నటరాజ నాయక్,జాదవ్,చందు,అజయ్ (నాని),పవన్,అరుణ్,కార్తీక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లెం భరత్ కుమార్ రెడ్డికి పోలీసుల నోటీసులు

**రైల్వే కోడూరు, ప్రజా సీమ;**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పరీక్షల (డీఎస్సీ)లో అవినీతి మరియు అక్రమాలు జరిగాయంటూ నిర్వహించిన నిరసన ర్యాలీ తీవ్ర కలకలం రేపింది. ఈ ర్యాలీలో చురుగ్గా పాల్గొన్న రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డికి పోలీసులు ఈరోజు(సోమవారం )ఉదయం అధికారికంగా నోటీసులు అందజేశారు.డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ఇటీవల రైల్వే కోడూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. అభ్యర్థులకు న్యాయం చేయాలని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.శాంతియుతంగా నిరసన తెలిపిన తమపై పోలీసులు నోటీసులు జారీ చేయడంపై స్థానిక నాయకులు, నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా హక్కుల కోసం పోరాడుతుంటే, ప్రభుత్వ ఒత్తిళ్లతోనే పోలీసులు ఈ విధంగా నోటీసులు ఇస్తున్నారని తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నోటీసులకు భయపడేది లేదని, డీఎస్సీ బాధితులకు మరియు నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ ఘటనతో రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.



# నీటిసమస్య పరిష్కారానికి శ్రీరామ్ చినబాబు చొరవ

## - కృతజ్ఞతలు తెలిపిన బయ్యారెడ్డి కాలనీవాసులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కోళ్లబైలు పంచాయతీ,బయ్యారెడ్డి కాలనీలో కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యతో ఇబ్బందులు దుర్కొంటున్న కాలనీ వాసులు తమ సమస్యను రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలుసుకున్న శ్రీరామ్ చినబాబు వెంటనే స్పందించి,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.తాగునీరు ప్రజల నిత్యావసర అవసరమని గుర్తించి,సమస్యను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేశారు.దీంతో రాత్రి తమ దృష్టికి వచ్చిన సమస్యను ఉదయానికే పరిష్కరించి,కాలనీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.ప్రజల నుంచి సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించి,కేవలం మాటలకే పరిమితం కాకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండి,వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న శ్రీరామ్ చినబాబుకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే తన ప్రధాన లక్ష్యమని శ్రీరామ్ చినబాబు స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితమవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంజుల,సుజాత,శాంతమ్మ,గీత,లక్ష్మీదేవి,కాలనీ వాసులు పాల్గొన్నారు.



# కలకడలో రాబిస్‌పై అవగాహన కార్యక్రమం.

## పారిశుద్ధ్య కార్మికులకు యాంటీ రాబిస్ టీకాలు

**కలకడ ప్రజాసీమ:**

ప్రపంచ రాబిస్ డే సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు కలకడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజలకు, పారిశుద్ధ్య కార్మికులకు రాబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాబిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీ రాబిస్ టీకాలు వేయించారు. కుక్కలు లేదా ఇతర జంతువులు కరిచినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలకడ ఎంపీడీవో ఎన్. భాను ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా ఖాతూన్, డిప్యూటీ ఎంపీడీవో ఎ. శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కె. నాగరాజులు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ వద్ద బస్సులు నిలపాలి:

## ప్రిన్సిపల్ లీలా శ్రీహరి

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండలంలోని ఆదర్శ పాఠశాల వద్ద ఆర్డినరీ ఆర్టీసీ బస్సులు ఆపకుండా వెళ్లిపోతుండటంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి తెలిపారు.ప్రతిరోజూ పలువురు విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు బస్సుల ద్వారా రాకపోకలు సాగిస్తుంటారని, అయితే బస్సులు పాఠశాల వద్ద నిలవకపోవడంతో తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆదర్శ పాఠశాల వద్ద ఆర్డినరీ బస్సులకు తప్పనిసరిగా స్టాప్ కల్పించి నిలిపేలా ఆర్టీసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# కరెంట్ లైన్ టచ్ కావడంతో వ్యక్తికి గాయాలు!

**పుంగనూరు ప్రజా సీమ :**

నియోజకవర్గ పరిధిలోని చౌడేపల్లి మండలం అంకు తోటపల్లి గ్రామం వద్ద సోమవారం ఆర్డిఎస్ లైన్ పనులు చేస్తుండగా కలకత్తా కు చెందిన తోజు కుమారుడు సైదులు ఖాన్(25) వీధి పోలుమానులకు లైట్లు బిగుస్తుండగా పైనున్న కరెంటు వైర్లు తగలడంతో అతనికి తల చేతులకు గాయాలయ్యాయి గమనించిన తోటి సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ విషయమై చౌడేపల్లి ఏఈ శశి కుమార్ ని వివరణ కోరగా మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే( ఎల్ సి) వారు లైన్లు ఎక్కి వర్క్ చేశారని తెలిపారు.



# విద్యార్థులకు క్రీడా సామాగ్రి, దుస్తుల పంపిణీ,,

**పుల్లంపేట,(ప్రజా సీమ) పుల్లంపేట మండలం**

టీ.కమ్మ పల్లె గ్రామ వాస్తువులైన ప్రముఖ పాండిచ్చేరి డాక్టర్ గుడారు సుబ్బరాయుడు వారి తల్లి గుడారు సీతమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా జడ్పీహెచ్ఎస్ టీ.కమ్మ పల్లె పాఠశాలకు సాఫ్ట్బాల్ బ్యాట్ మరియు బాల, బాలికలకు స్పోర్ట్స్ డ్రస్సులను వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ సార్ ,, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సిభక్తుల , వ్యాయామ ఉపాధ్యాయులు దిగదారి నాగరాజు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





# యోగా పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సత్తా

## - డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ హర్షం

**వేంపల్లె ప్రజాసీమ:**

ఎస్జీఎఫ్ఐ అండర్-19 జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తమ సత్తా చాటి అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు. కడపలోని హెవెన్ బర్డ్స్ పాఠశాలలో ఈనెల 27న నిర్వహించిన ఈ పోటీల్లో ట్రిపుల్ ఐటీకీ చెందిన 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 11 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో అలాగే ద్వితీయ స్థానంలో ఒకరు నిలిచారు. విద్యార్థులతో పాటు శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన యోగా ట్రైనర్స్ అశోక్, శ్రీదేవి లను ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్, పరిపాలన అధికారి డా.రవికుమార్, అకాడమీక్ డీన్ డి.రమేష్, ఫైనాన్స్ అధికారి జీ.రమేష్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్ లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం!

**పుంగనూరు ప్రజాసీమ :**

సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వనమల దీన్ని, బసివి నాయన పల్లి, మేకనజామునపల్లి, ఏటవాకిలి, ప్రసన్నయ్య గారి పల్లి. గ్రామాలలో అంగన్వాడి కేంద్రంలో సోమవారం పౌష్టికాహారం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు కొండ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి రూరల్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నాగరాజా , అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు



# రూ.27 కోట్లతో మదనపల్లెలో అభివృద్ధి పనులను శంఖుస్థాపన

## - మారనున్న పట్టణ రూపురేఖలు

## - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మున్సిపాలిటీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు,బిటి రోడ్లు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.27 కోట్ల నిధులను కేటాయించారు.ఆ నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించారు.మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని శంకుస్థాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.27 కోట్ల మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం జరిగిందని,ఇప్పటికే నియోజకవర్గంలో 100 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ఈ నిధులతో మదనపల్లి పట్టణంలో సిసి రోడ్లు,బిటి రోడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,ఆర్.జె.వెంకటేష్,నవీన్ చౌదరి,రాటకొండ భారతి,కృష్ణ (కమలామద్రి),ఎస్ఎం రఫీ,పోతబోలు సుధాకర్,బోనాసి జాన్ బాబు,తమ్మిశెట్టి రామకృష్ణ,నరసింహులు,నాగమణి,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# వైన్ షాపులకు దరఖాస్తు చేసుకోండి!

## చిత్తూరు జిల్లా ప్రొవిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్!

**పుంగనూరు ప్రజాసీమ :**

పట్టణంలోని ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్తూరు జిల్లా ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పుంగనూరు ఎక్సైజ్ స్టేషన్ కు సంబంధించి అన్నమయ్య జిల్లా కలెక్టర్ ద్వారా నాలుగు లిక్కర్ షాప్ కు రిటైల్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, ఇందులో పుంగనూరు మున్సిపాలిటీ లో మూడు షాపులు, సోమల పట్టణానికి ఒక షాపు కు నోటిఫికేషన్ ఇచ్చామని అలాగే చిత్తూరు జిల్లాకు సంబంధించి పెద్దపంజాణి మండలం గౌడ కులానికి సంబంధించిన వారికి ఒక షాపుకు నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు . దరఖాస్తుకు ఆఖరు గడువు తేదీ అక్టోబర్ 1వ తేదీ అని ,దరఖాస్తు రుసుము మూడు లక్షలు ,వెయ్యి రూపాయలు ప్రాసెసింగ్ ఛార్జ్ ఉంటుందని అన్నారు . పుంగనూరు , సోమల కు సంబంధించిన షాపులకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ తేదీ డ్రా ఆఫ్ లాట్ జరుగుతాయని అలాగే పెద్దపంజాణి షాపుకు చిత్తూరు కలెక్టర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ తేదీ డ్రా ఆఫ్ లాట్ జరుగుతుందని ఆయన తెలిపారు.నాటు సారా, గంజాయి, నిషేధించిన మత్తు పదార్థాలు బెల్ట్ షాపులు సమాచారాన్ని14405 కు సమాచారం అందిస్తే 24 గంటల లోపల చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పుంగనూరు ప్రొవిజన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.



# 11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ఇద్దరు ముద్దాయిల అరెస్ట్.. పోలీసులను అభినందించిన ఎస్పీ

**వీరబల్లి, (ప్రజా సీమ)**

వీరబల్లి పోలీసులు ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి నుంచి 11 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.తిరుమలై జిల్లా చెందిన షేక్ బర్క్ తుల్లా నూరుల్లా, పొన్నుస్వామి మాణిక్యంను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల బరువు 382 కిలోలు కాగా, వాటి విలువ సుమారు రూ.19.10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితులను పట్టుకుని ఎర్రచందనం స్వాధీనం చేసుకున్న వీరబల్లి ఎస్ఐ సుస్మిత, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



ప్రజాసీమ

# గేట్, జామ్ 2027 పై విధ్యార్థులకు అవగాహన

## - పోటి పరిక్షల్లో, ప్రముఖ సంస్థల్లో అవకాశాలపై మార్గదర్శకత్వం

**వేంపల్లె ప్రజాసీమ:**

జాతీయస్థాయి పరిక్షలైన గేట్, జామ్ 2027 ద్వారా ఉన్నత విద్యా, పరిశోధన అవకాశాలు, వృత్తి మార్గాలు, సన్నద్ధత వ్యూహాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ ఉన్నత విద్య, పోటి పరిక్షల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా అద్భుతమైన స్పందన లభించింది. గేట్ మాజీ ఛైర్మన్, ప్రస్తుత మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ సురేష్ కుమార్ విశిష్ట వక్తగా హాజరై విధ్యార్థులకు పలు దిశా నిర్దేశాలిచ్చారు. నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా విధ్యార్థులు గణనీయమైన ప్రయోజనం పొందుతారని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గేట్, జామ్ ప్రాముఖ్యత, ప్రముఖ సంస్థల్లో ఉన్నత విద్య, పరిశోధన, వృత్తి అవకాశాలకు మార్గాలను తెరవడంపై వీటి పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా ప్రత్యక్షంగా, 500 మందికి పైగా విధ్యార్థులు ఆన్లైన్ విధానంలో పాల్గొని విజయవంతం చేశారు. జాతీయ స్థాయి పోటి పరిక్షలు, ప్రముఖ సంస్థల్లోని అవకాశాల గురించి విధ్యార్థులకు నిపుణుల మార్గదర్శకత్వం, సమాచారం అందించేందుకు ట్రిపుల్ ఐటీకి చెందిన ఉన్నత విద్య, పోటి పరిక్షల విభాగం చొరవ కార్యక్రమం విజయవంతంగా నిలిచింది. ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి డా.రవికుమార్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, సెంట్రల్ డీన్ డా.కొండారెడ్డి, ఉన్నత విద్య, పోటి పరిక్షల విభాగం కోఆర్డినేటర్ భాస్కరయ్య, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలేశుని కోవెల హద్దులు ఏర్పాటు చేయండి

## మండల తాసిల్దార్ కు వినతి

**సిద్ధవటం ప్రజా సీమ**

దశాబ్ది కాలం నాటి అతి పురాతనమైన తిరుమలేశుని కోవెల హద్దులు, భక్తులు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలని మండల తాసిల్దార్ విజయకుమార్ కు మండల కేంద్రమైన సిద్దవటంలో తన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్య పరిష్కారకు వేదికలో వినతి పత్రం సమర్పించారు మండలంలోని శాఖరాజు పల్లి సర్వేనెంబర్ 175/1 నందు ప్రభుత్వ రెవెన్యూ డికెటి కొండ పరంబోకులో 76 ఎకరాల 24 సెంట్ల భూమిలో పురాతనమైన తిరుమలేశుని కోవెల హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా ఆ ప్రాంత నివాసులు మాట్లాడుతూ ముమ్మడి గుంటపల్లి, బ్రాహ్మణపల్లి, మోహిదీన్ సాహెబ్ పల్లె గ్రామాలకు చెందిన అతి పురాతనమైన తిరుమలేశుని కోవెల కు శ్రావణ మాసంలో 3 గ్రామాలకు చెందిన ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని భక్తులు కోవెల కు వెళ్లాలంటే ఉన్న రహదారి ముళ్ళ పొదల్లో ఉండడంతో భక్తులు వెళ్లలేకపోతున్నారని తెలిపారు దశాబ్ది కాలం నాటి పురాతనమైన ఆలయం నందు తిరుమలేశుని పాదాలు కళ్లకు కట్టినట్టుగా ఉన్నాయని తిరుమలేశుని భూమాన్యం సర్వే నెంబర్, 318, 80 సెంట్లు, 210 /2 70 సెంట్లు భూమి ఉందని అధికారులు నిర్ధారణ చేసి హద్దులు ధ్రువీకరించాలని తెలిపారు పురాతనమైన తిరుమలేశుని కోవెల హద్దులు ధ్రువీకరించాలని రెవిన్యూ అధికారులను గ్రామస్తుల కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవుల వెంకటరమణ, చిన్న సుబ్బారెడ్డి, రెడ్డయ్య, ఎరికల రెడ్డి, సుబ్బరామయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# దేశభక్తి,మానవత విలువలే విద్యార్థులకు నిజమైన ఆయుధాలు

## - చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సమాజ సేవను తన జీవిత లక్ష్యంగా మార్చుకుని,అనాథలు,నిరుపేదలు,వృద్ధుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి ఆధ్వర్యంలో విప్లవవీరుడు భగత్ సింగ్,మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు భగత్ సింగ్ త్యాగం,ధైర్యసాహసాలు మరియు గుర్రం జాషువా మానవతా సందేశాలను ప్రతిబింబించే ప్రసంగాలు,గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినులు భగత్ సింగ్,గుర్రం జాషువా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎ.కవితా రాణి భగత్ సింగ్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ,దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని పేర్కొన్నారు.నేటి యువత ధైర్యం,నిజాయితీ,క్రమశిక్షణదేశభక్తి వంటి విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.దేశం అభివృద్ధి చెందాలంటే యువత ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి.ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సమాజం పట్ల బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలన్నారు.గుర్రం జాషువా కులం కాదు గొప్పది,గుణం గొప్పదనే సందేశం నేటి సమాజానికి ఎంతో అవసరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.అలాగే భగత్ సింగ్ ధైర్యం,త్యాగం ప్రతి భారతీయ యువకులకి ఆదర్శమని వివరించారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరూ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలతో దేశభక్తి భావాలను వ్యక్తపరచగా,సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.కవితా రాణి,ప్రధానోపాధ్యాయురాలు పి.గిరిజమ్మాల్,ఉపాధ్యాయురాలు సి.ఆర్ రెడ్డి ప్రసన్న,నేత్రావతి భారతి,భార్గవి,విద్యార్థులు పాల్గొన్నారు.



# 22-ఎ నిషేధిత భూసమస్యలకు పరిష్కారం చూపాలి

## - జిల్లా కలెక్టర్ కి భాజపా నాయకుల వినతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జిల్లాలో 22-ఎ నిషేధిత భూముల జాబితాను సమగ్రంగా పునఃపరిశీలించి,అర్హత ఉన్న ప్రైవేట్/పట్టా భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి,భూ యజమానుల సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజావారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 సెక్షన్ 22- ఎ,జి.ఓ ఎం.ఎస్ నెంబర్ 444 రెవిన్యూ (రిజిస్ట్రేషన్ -1) డిపార్ట్మెంట్ ప్రకారం 22-ఎ భూములపై గతంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు.జిల్లాలోని వివిధ మండలాలు,గ్రామాలలో అనేక భూములు సెక్షన్ 22-ఎ కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటం వలన భూ యజమానులు,రైతులు మరియు సాధారణ ప్రజలు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.22-ఎ జాబితాలో భూమి ఉన్న కారణంగా సంబంధిత భూములను విక్రయించడం,బదలాయించడం,రిజిస్ట్రేషన్ చేయడం మరియు కొన్ని సందర్భాల్లో బ్యాంకు రుణాలు పొందడం వంటి చట్టబద్ధమైన వ్యవహారాల్లో ప్రజలకు సమస ్యలు ఏర్పడుతున్నాయన్నారు. అదేవిధంగా కొన్ని భూములు వాటి వాస్తవ రికార్డులు,భూమి స్వభావం,హక్కులు మరియు సంబంధిత రెవెన్యూ రికార్డులను పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా నిషేధిత జాబితాలో కొనసాగుతున్నాయనే ఫిర్యాదులు కూడా ప్రజల నుండి



వస్తున్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 22-ఎ నిషేధిత ఆస్తుల జాబితా నిర్వహణలో ఏకరీతి,పారదర్శకత మరియు ఖచ్చితత్వం కోసం తాజా మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో,అన్ని జిల్లాలో కూడా సమగ్ర పునఃపరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లంపల్లి ప్రశాంత్,రాష్ట్ర కో-ఆపరేటివ్ సంఘ సభ్యులు బి.గోపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి,రూరల్ మండల అధ్యక్షులు నాగరాజ,భాస్కర్ నాయుడు,పెద్ద మండ్యం రాజు,చిన్నప్ప,గోకుల్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వంపై మంత్రి నారాయణ కు వినతి

## -శ్వేతారెడ్డి, రాఘవేంద్ర కుమార్

**రాజంపేట,(ప్రజా సీమ)**

రాజంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వాన్ని తమకు కేటాయించాలని కోరుతూ శ్వేతారెడ్డి, రాఘవేంద్రకుమార్ మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను సోమవారం నెల్లూరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో తమకు అవకాశం కల్పిస్తే పార్టీ విజయానికి దోహదపడే అంశాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు.రాజంపేట పట్టణంలో బలిజ,రెడ్డి సామాజికవర్గాలకు గణనీయమైన ఓటు బ్యాంకు ఉందని, ఆయా వర్గాలతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని వారు వివరించారు. అదేవిధంగా మైనారిటీలు, బీసీలు,ఎస్సీలు, ఎస్టీలతోనూ స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాలతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీకి మద్దతు సమీకరించగలమని మంత్రి నారాయణ కు వివరించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు,స్థానికంగా పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని వారు పేర్కొన్నారు. తమకు చైర్మన్ అభ్యర్థిత్వం కేటాయిస్తే పార్టీ నిర్ణయానికి అనుగుణంగా పనిచేసి విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.వారి అభ్యర్థిత్వం, స్థానిక పరిస్థితులపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించినట్లు శ్వేతారెడ్డి,



రాఘవేంద్రకుమార్ తెలిపారు.

# ఆత్మీయ సన్మాన మహోత్సవం... నిజవంతం

**రాజంపేట,(ప్రజా సీమ)**

డాక్టర్ కొండూరు శరత్ కుమార్ రాజు కి ఆత్మీయ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజంపేట పట్టణంలోని ఏబి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని శరత్ కుమార్ రాజును శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొండూరు శరత్ కుమార్ రాజు ప్రజలకు ఎన్నో సేవలు అందించారని అలాగే రాజకీయాల్లో లోనే కాక న్యాయవాదిగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించారని అన్నారు. కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూతనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ప్రజా సేవలో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు, స్థానిక ప్రజలు




పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిట్స్‌లో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ -2026

## - ఉత్సాహంగా పాల్గొన్న 73 విద్యార్థి బృందాలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని మిట్స్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్,స్టార్టప్ సెల్ అండ్ సి.ఎస్.ఈ - ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2026 కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ వాస్తవ ప్రపంచంలో ఎదురవుతున్న వివిధ సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న పరిష్కారాలను రూపొందించేలా విద్యార్థులను ప్రోత్సహించడం, వారిలో ఆవిష్కరణ,సృజనాత్మక ఆలోచన,సమస్య పరిష్కార నైపుణ్యాలు,జట్టుకృషి మరియు సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడం ఈ హ్యాకథాన్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ హ్యాకథాన్‌లో మొత్తం 73 విద్యార్థి బృందాలు ఉత్సాహంగా పాల్గొన్నాయని ఆయన అన్నారు.వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు బృందాలుగా ఏర్పడి,వారికి కేటాయించిన విభిన్న సమస్య ప్రకటనలపై పనిచేస్తూ వినూత్న పరిష్కారాలను రూపొందించారని పేర్కొన్నారు.విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సమస్యలను విశ్లేషించడం,పరిష్కారాలను రూపొందించడం,వాటిని ప్రాజెక్టుల రూపంలో అభివృద్ధి చేయడం ద్వారా నూతన పరిశోధన,సాంకేతిక ఆవిష్కరణలపై ఆచరణాత్మక అవగాహన పొందారని తెలిపారు.ఇంటర్నల్ హ్యాకథాన్‌లో పాల్గొన్న 73 బృందాల్లో ప్రతిభ కనబరిచిన 50 ఉత్తమ బృందాలను తదుపరి దశకు ఎంపిక చేసినట్లు తెలిపారు.ఎంపికైన ఈ మొదటి 50 బృందాల ప్రాజెక్టు నివేదికలను ఏఐసిటిఈ పోర్టల్‌లో సమర్పించినట్లు ఆయన తెలిపారు.ఏఐసిటిఈ పోర్టల్ ద్వారా పరిశీలన అనంతరం ఎంపికయ్యే బృందాలు జాతీయస్థాయిలో నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో పాల్గొని తమ పరిష్కారాలను ప్రదర్శించే అవకాశం పొందుతారని తెలిపారు.భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఏఐసిటిఈ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయస్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కు మిట్స్ విద్యార్థి బృందాలను సిద్ధం చేయడంలో ఈ ఇంటర్నల్ హ్యాకథాన్ ఒక ముఖ్యమైన వేదికగా నిలిచిందన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఐ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.చొక్కనాథన్,కో-ఆర్డినేటర్ బి భాస్కర్,స్టార్టప్ సెల్ కో-ఆర్డినేటర్ ప్రనీల్ కుమార్,జి.విశ్వనాథ్,ఎస్.గోపాలకృష్ణన్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# తిరుమలేశుని కోవెల హద్దులు ఏర్పాటు చేయండి









## మండల తాసిల్దార్ కు వినతి

సిద్ధవటం ప్రజా సీమ

దశాబ్ది కాలం నాటి అతి పురాతనమైన తిరుమలేశుని కోవెల హద్దులు, భక్తులు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలని మండల తాసిల్దార్ విజయకుమార్ కు మండల కేంద్రమైన సిద్దవటంలో తన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్య పరిష్కారకు వేదికలో వినతి పత్రం సమర్పించారు మండలంలోని శాఖరాజు పల్లి సర్వేనెంబర్ 175/1 నందు ప్రభుత్వ రెవెన్యూ డికెటి కొండ పరంబోకులో 76 ఎకరాల 24 సెంట్ల భూమిలో పురాతనమైన తిరుమలేశుని కోవెల హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా ఆ ప్రాంత నివాసులు మాట్లాడుతూ ముమ్మడి గుంటపల్లి, బ్రాహ్మణపల్లి, మోహిదీన్ సాహెబ్ పల్లె గ్రామాలకు చెందిన అతి పురాతనమైన తిరుమలేశుని కోవెల కు శ్రావణ మాసంలో 3 గ్రామాలకు చెందిన ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని భక్తులు కోవెల కు వెళ్లాలంటే ఉన్న రహదారి ముళ్ళ పొదల్లో ఉండడంతో భక్తులు వెళ్లలేకపోతున్నారని తెలిపారు దశాబ్ది కాలం నాటి పురాతనమైన ఆలయం నందు తిరుమలేశుని పాదాలు కళ్లకు కట్టినట్టుగా ఉన్నాయని తిరుమలేశు ని భూమాన్యం సర్వే నెంబర్, 318, 80 సెంట్లు, 210 /2 70 సెంట్లు భూమి ఉందని అధికారులు నిర్ధారణ చేసి హద్దులు ధ్రువీకరించాలని తెలిపారు పురాతనమైన తిరుమలేశుని కోవెల హద్దులు ధ్రువీకరించాలని రెవిన్యూ అధికారులను గ్రామస్తుల కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవుల వెంకటరమణ, చిన్న సుబ్బారెడ్డి, రెడ్డయ్య, ఎరికల రెడ్డి, సుబ్బరామయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన అధికారులు

సిద్ధవటం ప్రజా సీమ

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకొని ప్రతి విద్యార్థి కడుపునిండా రుచికరమైన భోజనం తినేందుకు స్మార్ట్ కిచెన్ సెంటర్లు ప్రారంభించిందని మండల విద్యాశాఖ అధికారి అరుణ-2, ఏపిఎం సుజాత తెలిపారు మండల కేంద్రమైన సిద్దోటంలో స్మార్ట్ కిచెన్ సెంటర్ ను సోమవారం వారు పరిశీలించి ప్రభుత్వ పాఠశాలకు అందిస్తున్న భోజనం పరిశీలించారు ఈ సందర్భంగా ఎంఈఓ, అరుణ మాట్లాడుతూ 30 ప్రభుత్వ పాఠశాలలకు స్మార్ట్ కిచెన్ సెంటర్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని అక్టోబర్ నెలలో పూర్తిస్థాయి పాఠశాలకు భోజనం అందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏపీఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు



# కడప జిల్లా రాజంపేటలో టీడీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ నవీన్ కుమార్ ముమ్మర ప్రయత్నాలు!

రాజంపేట ప్రజా సీమ)

: కడప జిల్లా రాజంపేటలో తెలుగుదేశం పార్టీని గత రెండు దశాబ్దాలుగా నమ్ముకుని, ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న డాక్టర్ నవీన్ కుమార్ రాజకీయ వేడెక్కిస్తున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆయన తన ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. ఇందులో భాగంగా, రాజంపేట పట్టణానికి చెందిన డాక్టర్ నవీన్ కుమార్ తాజాగా కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాజంపేట పట్టణంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ ఇబ్బందులు రాజంపేటలో జరుగుతున్న రాజకీయ సమీకరణాల గురించి రూపానంద రెడ్డికి ఆయన వివరించారు. రాజంపేటలో పార్టీ బలోపేతానికి తాను చేస్తున్న కృషిని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తీరును ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించి, సంపూర్ణ సహకారం అందించాలని ఆయనను కోరారు. డాక్టర్ నవీన్ కుమార్ విజ్ఞప్తిపై కోడూరు నియోజకవర్గ ఇంచార్జ్ రూపానంద రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. పార్టీ కోసం సుదీర్ఘకాలంగా సేవనందిస్తున్న నాయకుడికి సముచిత ప్రాధాన్యత ఉంటుందని, అందరి సమన్వయంతో ముందుకు వెళ్దామని ఆయన భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ భేటీ స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



# మాధవరం-1 వాసి డాక్టర్ ఎం.పి. నరసింహకు ప్రతిష్ఠాత్మక వైద్య పురస్కారం

## ఇండియన్ మెడికల్ అవార్డ్స్--2026లో ఉత్తమ వైద్య నిపుణుడిగా గుర్తింపు..

## అభినందించిన స్థానిక ప్రజలు







సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ మేరువ పెంచల నరసింహకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ మెడికల్ అవార్డ్స్--2026 పురస్కారం లభించింది. తిరుపతికి సంబంధించిన శ్రీ మారుతి హాస్పిటల్లో వైద్యం అందిస్తున్న ఆయనకు 'ఉత్తమ వైద్య ప్రాక్టీషనర్ విభాగంలో ఈ పురస్కారం దక్కింది. చెన్నైలో సెప్టెంబరు 27 ఆదివారం నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో డాక్టర్ ఎం.పి. నరసింహకు నిర్వాహకులు పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించడంతో పాటు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, అంకితభావంతో కూడిన సేవలను అందిస్తున్నందుకు ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ప్రశంసాపత్రంలో పేర్కొన్నారు. మాధవరం-1 గ్రామానికి చెందిన డాక్టర్ నరసింహ జాతీయ స్థాయి వైద్య పురస్కారం అందుకోవడం పట్ల స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. స్వగ్రామానికి చెందిన వైద్యుడు వైద్య రంగంలో ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవడం గ్రామానికి గర్వకారణమని వారు పేర్కొంటూ డాక్టర్ నరసింహకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంతేకాకుండా సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల ప్రజలకు ప్రతి రెండవ ఆదివారం మాధవరం-1 బస్టాండు నందు నిరుపేదలకు వైద్యం అందిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని స్దానికులు ఆకాంక్షించారు.

# కోర్టుకు నిందితులను హాజరుపరచడం లో విఫలం

## నలుగురు పూచీకత్తుదారులకు ఆరు నెలల జైలు శిక్ష

కడప, సెప్టెంబర్ 28(ప్రజాసీమ)

పరారీలో ఉన్న నిందితుడు అల్తాఫ్ హుస్సేన్‌ను కోర్టు ముందు హాజరుపరచడంలో విఫలమైన నలుగురు పూచీకత్తుదారులకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి రాజగోపాల్ న్యాయస్థానం ఆరు నెలల జైలు శిక్ష విధించింది. నిందితుడిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అతడిని న్యాయస్థానం ముందు హాజరుపరచడంలో పూచీకత్తుదారులు విఫలమయ్యారు. నిందితుడు పరారైన నేపథ్యంలో పూచీకత్తు మొత్తాన్ని చెల్లించడంలో కూడా విఫలమైనట్లు కోర్టు పేర్కొంది. దీంతో కాజీపేట మండలం నాగసానిపల్లి చెందిన బత్తల వెంకటరమణ, తమ్మిశెట్టి సుబ్బారాయుడు, జి. సుబ్బకృష్ణ, పల్లపు నాగేశ్వరమ్మలకు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు వారిని కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ వ్యవహారం ప్రజా డిపాజిటర్ల పరిరక్షణ ఆర్థిక సంస్థల చట్టం--1999లోని సెక్షన్ 5 కింద కడప తాలూకా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన రెండు కేసులకు సంబంధించినది. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు అల్తాఫ్ హుస్సేన్ లులు ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజల నుంచి పెట్టుబడి డిపాజిట్లు సేకరించి, అనంతరం వాటిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లు కేసులు నమోదయ్యాయి. నిందితుడు కోర్టుకు హాజరుకాకుండా పరారీలో ఉండటంతో నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అతడికి పూచీకత్తుదారులుగా ఉన్న నలుగురు వ్యక్తులు నిందితుడిని కోర్టు ముందు హాజరుపరచడంలో విఫలమవడంతో న్యాయస్థానం ఈ మేరకు శిక్ష విధించింది.



# హంద్రీ-నీవా నీటితో ?మదనపల్లె ప్రజల దాహార్తిని తీర్చాలి

## - ముందుగా బహుదా కాలువలకు విడుదల చేయాలి

## - బీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ డిమాండ్

మదనపల్లె (ప్రజా సీమ) :



అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో గత కొంతకాలంగా నెలకొన్న తీవ్రమైన తాగునీటి సంక్షోభంపై బహుజన యువసేన (బీవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టరుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని,పురపాలక సంఘం ద్వారా 13 నుండి 15 రోజులకు ఒకసారి మాత్రమే నీరు వస్తుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. మంచినీటి కోసం మహిళలు కిలోమీటర్ల దూరం నడవాల్సి రావడం లేదా ప్రైవేట్ ట్యాంకర్లపై వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి రావడం దారుణమన్నారు. తీవ్రమైన వేసవిలో నీరు అందక వృద్ధులు,మహిళలు,చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని,పేద కూలీలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ?ఈ తీవ్ర సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని,హంద్రీ-నీవా నీటిని మొదటగా మదనపల్లె ప్రాంతంలోని బహుదా కాలువలకు/రిజర్వాయర్‌కు మాత్రమే పూర్తిస్థాయిలో విడుదల చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రజల దాహార్తిని తీర్చి,భూగర్భ జలాలను పునరుద్ధరించిన తర్వాతే మిగతా ప్రాంతాలకు లేదా ఇతర టౌన్లకు నీటిని విడుదల చేయాలని స్పష్టం చేశారు. బహుదా కాలువలకు నీరు చేరితేనే బోర్వెల్స్ రీఛార్జ్ అయ్యి మున్సిపల్ తాగునీటి సరఫరా వ్యవస్థ గాడిన పడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్య తీవ్రతను,ప్రాధాన్యతను గుర్తించి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి,ప్రథమ ప్రాధాన్యతగా హంద్రీ-నీవా నీటిని బహుదా కాలువలకు విడుదల చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పునీత్ కుమార్ మదనపల్లె ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు.

# ఓటీటీలోకి కార్తీ 'సర్దార్ 2'.. మూడు వారాల్లోనే డిజిటల్ ఎంట్రీ!

తమిళ హీరో కార్తీ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్ 2' ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమైంది. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా.కార్తీ కెరీర్‌లో విజయవంతమైన చిత్రాల్లో ఒకటైన 'సర్దార్'కు కొనసాగింపుగా రూపొందింది. భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఈ సీక్వెల్ మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. తమిళంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు మిశ్రమ స్పందనే లభించింది. ఇప్పుడు థియేట్రికల్ రన్ ముగించుకుని డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో 'సర్దార్ 2' అక్టోబర్ 1 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ముఖ్యంగా ఈ సినిమా థియేటర్లలో సెప్టెంబర్ 10న విడుదల కాగా.కేవలం మూడు వారాల్లోనే ఓటీటీలోకి వస్తుండటం గమనార్హం.అంతేకాదు.. ఓటీటీ విడుదలను కేవలం తమిళానికి మాత్రమే పరిమితం చేయకుండా పలు భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులు ఈ సినిమాను వీక్షించవచ్చు. థియేటర్లలో మిస్ అయిన వారికి, మరోసారి సినిమాను చూడాలనుకునే కార్తీ అభిమానులకు ఇది మంచి అవకాశం కానుంది. 'సర్దార్ 2'లో కార్తీ మరోసారి విభిన్నమైన పాత్రల్లో కనిపించారు. ఈ సినిమాలో ఆయన తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. రా ఏజెంట్ చంద్రబోస్ అలియాస్ సర్దార్ పాత్రలో ఒక వైపు కనిపిస్తే.. మరోవైపు ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాష్‌గా నటించారు. ఈ రెండు పాత్రల మధ్య ఉండే వ్యత్యాసం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ కథానాయికలుగా నటించగా.. ఎస్.జే. సూర్య ప్రతినాయకుడి పాత్రలో కనిపించారు. స్పై యాక్షన్ అంశాలతో పాటు భారీ యాక్షన్ సన్నివేశాలతో సినిమాను తెరకెక్కించారు. ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఎస్. లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా ఈ చిత్రాన్ని నిర్మించారు. సామ్ సీఎస్ సంగీతం అందించగా.జార్జ్ సి. విలియమ్స్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. విజయ్ వేలుకుట్టి ఎడిటింగ్ చేశారు. తెలుగులో ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ విడుదల చేసింది. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఫలితం అందుకోలేకపోయిన 'సర్దార్ 2'.. ఓటీటీలో మాత్రం ఎలాంటి స్పందనను అందుకుంటుందో చూడాలి. ముఖ్యంగా బహుభాషల్లో స్ట్రీమింగ్ కావడంతో డిజిటల్ ప్రేక్షకుల్లో సినిమాపై మరోసారి ఆసక్తి ఏర్పడే అవకాశం ఉంది.

# టీవీలో సందడికి సిద్ధమైన రామ్ చరణ్ 'పెద్ది'.. హిందీలో టెలికాస్ట్ తేదీ ఎప్పటి నుండి అంటే

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'పెద్ది' సినిమా ఇప్పుడు బుల్లితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. థియేటర్లలో విడుదలైన కొన్ని నెలల తర్వాత ఈ సినిమా టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అయింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ డ్రామా జూన్ 9, 2026న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా హిందీ టెలివిజన్ ప్రీమియర్‌కు సంబంధించిన తేదీ అధికారికంగా ఖరారైంది.హిందీ ప్రేక్షకుల కోసం సోనీ మ్యాక్స్ 'పెద్ది' చిత్రాన్ని అక్టోబర్ 25, 2026న రాత్రి 8 గంటలకు ప్రసారం చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో రామ్ చరణ్ అభిమానులతో పాటు హిందీలో ఈ సినిమాను టెలివిజన్‌లో చూడాలనుకునే ప్రేక్షకులకు మరో అవకాశం లభించనుంది. థియేటర్లలో సినిమా మిస్ అయిన ప్రేక్షకులు, అలాగే టీవీ ప్రీమియర్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఈ ప్రకటన ఆసక్తిని పెంచుతోంది.ఇక తెలుగు టెలివిజన్ ప్రీమియర్‌కు సంబంధించి మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే దసరా సందర్భంగా 'పెద్ది'ని జీ తెలుగు ఛానల్‌లో ప్రసారం చేసే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై ఛానల్ లేదా చిత్రబృందం నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ దసరా సందర్భంగా తెలుగు టెలివిజన్ ప్రీమియర్ ఖరారైతే, పండుగ సీజన్‌లో మెగా అభిమానులకు ఇది ప్రత్యేక ట్రీట్‌గా మారే అవకాశం ఉంది. బుచ్చిబాబు సానా తెరకెక్కించిన 'పెద్ది'లో రామ్ చరణ్ విభిన్నమైన పాత్రలో కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే కథలో యాక్షన్, భావోద్వేగాలు, క్రీడా అంశాలను మేళవించినట్లు సినిమా ప్రచార కార్యక్రమాల్లో చిత్రబృందం వెల్లడించింది. రామ్ చరణ్ పాత్రకు తగ్గట్టుగా ఆయన లుక్, యాక్షన్ సన్నివేశాలు, బాడీ లాంగ్వేజ్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటించారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో కనిపించగా, జగపతి బాబు సహా పలువురు నటీనటులు ముఖ్యమైన పాత్రలు పోషించారు. భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రానికి కథ, యాక్షన్‌తో పాటు సంగీతం కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచింది.'పెద్ది'కి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. చిత్రంలోని పాటలు, నేపథ్య సంగీతంపై విడుదలకు ముందు నుంచే అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే ఓటీటీ విడుదల ద్వారా ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చిన 'పెద్ది', ఇప్పుడు టెలివిజన్ ద్వారా మరింత విస్తృత ప్రేక్షకులను చేరుకోనుంది. ముఖ్యంగా హిందీ టెలివిజన్ ప్రీమియర్ తేదీ ఖరారు కావడంతో రామ్ చరణ్ అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇక తెలుగు టెలివిజన్ ప్రీమియర్ ఎప్పుడు ఉంటుందనే దానిపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

# నటి రకుల్ ప్రీత్ సింగ్ ఇంట్లో ఐటీశాఖ సోదాలు





బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్ తో పాటు ఆమె మామ, ఫిల్మ్ ప్రొడ్యూసర్ వాసు భగ్నాని, పనోరమా స్టూడియోస్‌తో పాటు మొత్తం 12 ప్రదేశాల్లో ఇవాళ ఆదాయపు పన్ను శాఖ తనిఖీలు నిర్వహిస్తున్నది. నిధుల తరలింపులో అక్రమాలు చోటుచేసుకున్న కోణంలో ముంబై ఇన్‌కం ట్యాక్స్ శాఖ ఈ సోదాలు చేపడుతున్నది. ఫిల్మ్ ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ పేరుతో విదేశాలకు నిధులు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముంబై ఐటీశాఖకు చెందిన పలు బృందాలు.ఇవాళ ఈ కేసులో డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులను పరిశీలిస్తున్నాయి.ఓవర్‌సీస్ లావాదేవీల గురించి కూడా ఐటీశాఖ ఆరా తీస్తున్నది. గత ఏడాది డిసెంబర్‌లో రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ కోసం ఓ డ్రగ్ కేసులో పోలీసులు గాలింపు చేపట్టిన విషయం తెలిసిందే. 2025, డిసెంబర్ 19వ తేదీన డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం పోలీసులు ఇద్దరు వ్యాపారులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 43 గ్రాముల కొకైన్, 11.5 గ్రాములు ఎండీఎంఏను సీజ్ చేశారు. అయితే ఈ కేసులో ఆ ఇద్దరు పెడ్లర్ల నుంచి అమన్ అయిదు సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అనుమానాలు ఉన్నాయి.




# జరీనా వహాబ్ గ్లింప్స్‌తో హైప్ పెంచేస్తున్న పూరీ టీం



టాలీవుడ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తోన్న మూవీ 'స్లమ్‌డాగ్ -- 33 టెంపుల్ రోడ్'. ఒక్క వాన పడితే కాకుల్లా చెట్ల కింద దాక్కునే జీవితాలు మావి అలాంటి మా బతుకులతో ఆడితే నేనెందుకు వదులుతా అంటూ ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ నెట్టింట హైప్ పెంచేస్తోంది.తాజాగా ఈ మూవీ నుంచి జరీనా వహాబ్ గ్లింప్స్‌ను షేర్ చేసింది పూరీ టీం. నాంపల్లి స్టేషన్‌కు వెళ్లి ట్రైన్ కింద తలపెట్టి చచ్చిపోదామనుకున్నాను. కానీ ధైర్యం సరిపోలేదు. ఈ ఆకలి ముందు అన్నీ ఓడిపోతాయి రా.సిగ్గు, లజ్జా, మానం, మర్యాద అన్నీ మంటకలిసిపోతాయి. కానీ బేటా ఆకలితో ప్రాణాలు తోడేస్తుంటే నాకు తెలియకుండానే నా చేతులు అడుక్కోవడం మొదలుపెట్టాయి.అంటూ జరీనా వహాబ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. పూరీ మార్క్ డైలాగ్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది.ఈ చిత్రానికి రమీ సంగీతం అందిస్తున్నాడు. ఛార్మి కౌర్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జె.బి. మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, జె.బి. నారాయణరావు కొండ్రోళ్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీ విజయ్ సేతుపతికి జోడీగా సంయుక్తా మీనన్ నటిస్తుండగా.టబు, దునియా విజయ్, బ్రహ్మాజీ, వి.టి.వి. గణేష్, విష్ణు రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

# నెట్‌ఫ్లిక్స్‌లోకి అడుగుపెడుతున్న చిరంజీవి.. సినిమాతో కాకుండా సరికొత్త పాడ్‌కాస్ట్‌తో సందడి



మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు మరో ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. దశాబ్దాలుగా తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన చిరంజీవి.. ఇప్పుడు డిజిటల్ వేదికపై సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ కోసం ఆయన ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని చేయనున్నారనే వార్తలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. చిరంజీవి ప్రధానంగా సినిమాల్లోనే కనిపిస్తుంటారు. అయితే ఈసారి సినిమాకు భిన్నంగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌కు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం ద్వారా తన వ్యక్తిగత, సినీ జీవితంలోని అనుభవాలను ప్రేక్షకులతో నేరుగా పంచుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.వాస్తవానికి చిరంజీవితో ఓ డాక్యుమెంటరీ రూపొందించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు సమాచారం. అయితే తన జీవిత ప్రయాణం, సినీ అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్లు, విజయాలు, మరచిపోలేని సంఘటనల గురించి మరింత స్వేచ్ఛగా మాట్లాడేందుకు పాడ్‌కాస్ట్ రూపం సరైనదని చిరంజీవి భావించినట్లు కథనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రముఖులు తమ జీవిత విశేషాలను సంభాషణల రూపంలో ప్రేక్షకులతో పంచుకునే కార్యక్రమాలకు మంచి ఆదరణ ఉండటంతో ఈ విధానాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.ఈ పాడ్‌కాస్ట్‌లో చిరంజీవి తన కెరీర్‌లోని ఎన్నో ఆసక్తికరమైన విషయాలను గుర్తు చేసుకునే అవకాశం ఉంది. నటుడిగా ఎదిగిన తొలి ంచుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో సాధారణంగా ఇంటర్వ్యూల్లో చెప్పని ఎన్నో విషయాలు ఈ కార్యక్రమం ద్వారా బయటకు రావచ్చనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.ఈ కార్యక్రమానికి మరో ప్రత్యేకత కూడా ఉన్నట్లు సమాచారం. చిరంజీవి కుమార్తె, నిర్మాత సుష్మిత కొణిదెల ఈ పాడ్‌కాస్ట్‌ను నిర్మించనున్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి. అదే నిజమైతే తండ్రి చిరంజీవి కోసం ఆమె నిర్మాణ బాధ్యతలు చేపట్టే మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుగా ఇది నిలవనుంది.అయితే ఈ పాడ్‌కాస్ట్‌కు సంబంధించి నెట్‌ఫ్లిక్స్ లేదా చిరంజీవి కుటుంబం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అధికారికంగా ధృవీకరణ వచ్చిన తర్వాత కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎన్ని భాగాలు ఉంటాయి, ఎలాంటి అంశాలపై చిరంజీవి మాట్లాడనున్నారు వంటి విషయాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రాజమౌళి--సూర్య కాంబినేషన్‌పై మళ్లీ పెరిగిన ఆసక్తి

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, తమిళ స్టార్ హీరో సూర్య కాంబినేషన్‌పై ఎప్పటినుంచో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. వీరిద్దరూ కలిసి సినిమా చేయబోతున్నారనే వార్తలు చాలాకాలంగా వినిపిస్తున్నప్పటికీ.ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా చెన్నైలో జరిగిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' కార్యక్రమంలో రాజమౌళికి ఇదే అంశంపై ప్రశ్న ఎదురవడంతో మరోసారి ఈ కాంబినేషన్ చర్చలోకి వచ్చింది.కార్యక్రమంలో యాంకర్ రాజమౌళిని సూర్యతో కలిసి సినిమా చేసే అంశంపై ప్రశ్నించారు. ఈ ప్రశ్న తనకు వస్తుందని ముందే ఊహించానని రాజమౌళి సరదాగా చెప్పారు. అయితే ప్రస్తుతానికి ఆ కాంబినేషన్‌కు సంబంధించిన ఎలాంటి వివరాలను వెల్లడించేందుకు ఆయన ఆసక్తి చూపలేదు. తాను ఏదైనా పెద్ద విషయా న్ని ఇప్పుడు బయటపెడితే.అది వెంటనే ప్రధాన చర్చగా మారిపోతుందని రాజమౌళి పేర్కొన్నారు. ప్రస్తుతం తాను పాల్గొంటున్న కార్యక్రమం, ప్రమోట్ చేస్తున్న సినిమాకు సంబంధించిన విషయాల కంటే.తను సూర్య కాంబి నేషన్ గురించే అందరూ మాట్లాడు కునే పరిస్థితి వస్తుందని, అందుకే వివరాలు చెప్పడం లేదన్నట్టుగా ఆయన సమాధా నం ఇచ్చారు. అయితే రాజమౌళి అక్కడితో ఆగకుండా అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచేలా ఓ చిన్న సి సినిమా చేస్తే మాత్రం అది ప్రత్యేకంగా ఉంటుందని ఆయన అన్నారు. దీంతో కార్యక్రమంలో ఉన్న అభిమానుల్లో ఒక్కసారిగా ఉత్సాహం కనిపించింది. ఆ సమయంలో సూర్య కూడా ముందు వరుసలోనే కూర్చుని ఉన్నారు. రాజమౌళి చేసిన వ్యాఖ్యలకు సూర్య నవ్వుతూ స్పందించడం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. వీరిద్దరి మధ్య జరిగిన ఈ చిన్న సంభాషణకు సంబంధించిన వీడియోలు, వ్యాఖ్యలు ఇప్పుడు అభిమానుల్లో వైరల్ అవుతున్నాయి.

# దుల్కర్ సల్మాన్ పేరుతో ఫేక్ ఖాతా.. హెచ్చరికల తర్వాత క్షమాపణలు



ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ పేరుతో కొనసాగుతున్న నకిలీ ఎక్స్ ఖాతా వ్యవహారం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఏబిఎబశ్రీుబవతీ అనే పేరుతో ఉన్న ఈ ఖాతా తన అధికారిక ఖాతా కాదని దుల్కర్ సల్మాన్ స్పష్టం చేసిన కొద్ది గంటల్లోనే.. ఆ ఖాతా నిర్వాహకుడు క్షమాపణలు చెప్పడం ఆసక్తికరంగా మారింది. తన పేరుతో కొనసాగుతున్న ఈ ఖాతా వల్ల తనతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని దుల్కర్ సల్మాన్ తెలిపారు. ఈ ఖాతా తనను అనుకరిస్తూ సినిమాలు, ఇతర నటీనటులకు సంబంధించిన పోస్టులు చేస్తోందని, దీంతో ఆ వ్యాఖ్యలు నిజంగానే తనవే అని కొందరు భావించే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు అనవసరమైన గందరగోళానికి, ప్రతికూలతకు దారితీస్తాయని తెలిపారు.దుల్కర్ నుంచి స్పష్టత వచ్చిన తర్వాత సదరు ఖాతా నిర్వాహకుడు క్షమాపణలు కోరుతూ ఒక నోట్‌ను పంచుకున్నాడు. ఈ ఖాతాను మొదట్లో సరదాగా, అభిమానుల అకౌంట్‌గా సృష్టించానని చెప్పాడు. కొన్ని సందర్భాల్లో దుల్కర్ సల్మాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్టులు, శీర్షికలను కూడా ఈ ఖాతాలో పంచుకున్నానని, దాంతో మరింత గందరగోళం ఏర్పడి ఉండొచ్చని అంగీకరించాడు. దుల్కర్ సల్మాన్‌తో పాటు ఆయన కుటుంబం, స్నేహితులు, తన ఖాతా ద్వారా తప్పుగా మోసగించబడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నట్లు ఖాతా నిర్వాహకుడు ^ను మార్చడం లేదా పూర్తిగా నిలిపివేయడం మంచిదని సూచించారు. ఇంకొందరు మాత్రం దుల్కర్ పేరును ఉపయోగించి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే, దుల్కర్ సల్మాన్ ఇటీవల నహాస్ హిదయత్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఐమ్ గేమ్' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆయన తెలుగు రొమాంటిక్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'లో నటిస్తున్నారు. పవన్ సాదినేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కొత్త నటి సాత్విక వీరావల్లి కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే కొత్త దర్శకుడు రవి నెలకుడితి తెరకెక్కిస్తున్న 'శ్రీ శ్రీ' చిత్రంలోనూ దుల్కర్ సల్మాన్ నటిస్తున్నారు. ఇందులో పూజా హెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma